


# నవభూమి

## జిల్లా అనుబంధం

05 ఏప్రిల్,2025 శనివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులకు ఆదేశం
- శ్రీ రామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- రాబోయే 7 రోజుల్లో పేదలకు రేషన్ కార్డులు మంజూరు
- పాలేరు నియోజకవర్గం పరిధిలో 950 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు
- నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి







**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 04 :** ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ రోడ్డు నిర్మాణ పనులను 10 రోజులలో ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో పర్యటించి ప్లాన్ నిధులు 3 కోట్లతో చేపట్టిన రాయగూడెం - తక్కెళ్లపాడు వయా కట్టుకాచారం రహదారి వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, పటిష్ట పరచు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో రికార్డు స్థాయిలో కురిసిన వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, రోడ్లు దెబ్బతిన్నాయని, తాత్కాలిక రోడ్ల మరమ్మత్తు, విద్యుత్ లైన్ లు పునరుద్ధరణ, ఇండ్లలోకి నీరు వచ్చిన కుటుంబాలకు పరిహారం, ఇసుక మేటలు వచ్చిన పొలాలకు సైతం నష్ట పరిహారం అందించామని అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో 950 కోట్ల పైగా రోడ్డు పనులు మంజూరు చేశామని అన్నారు. జంక్షన్ నుంచి కట్టుకాచారం వరకు 3 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులకు టెండర్లు పూర్తి చేశామని, రాబోయే 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కట్టుకాచారం నుంచి బుట్లగుంట వాగు వరకు 2.5 కోట్లతో రోడ్డు పనులు మంజూరు చేశామని అన్నారు. కట్టుకాచారం నుంచి తక్కెలపాడుకు 2 కోట్లు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు 41.5 లక్షలు మంజూరు చేశామని, రోడ్డు నిర్వహణకు కోటి 68 లక్షలు, గ్రామం మొత్తం మీద 6 కోట్ల 61 లక్షల పనులు మంజూరు చేశామని, వీటిని 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ప్రారంభిస్తామని అన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి కాగానే బస్సు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వారం రోజుల్లో రేషన్ కార్డులను మంజూరు చేస్తామని అన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత బహు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతులు పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి




# యాసంగిలోనూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- 4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల సహాయం గ్రీన్ చానల్ ద్వారా విడుదల
- నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 04 :** యాసంగి పంట కొనుగోళ్ల సమయంలోనూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత, రైతుల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. గత పాలకులు రాష్ట్రంపై అప్పుల భారం మోపినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయలు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల కోట్ల రైతుబంధు నిధులను



చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. మిల్లర్లు రైతుల నుండి తరుగు పేర అర కిలో తగ్గించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. శ్రీరామ నవమి నుంచి ఇందిరమ్మ ఇళ్లను రాజకీయాలకతీతంగా అర్హులందరికీ మొదటి దశలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ చానల్ ద్వారా 4 దశలలో నిధుల విడుదల జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం



**చింతకాని, నవభూమి, ఏప్రిల్ 4:** సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగసురారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించటం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మచ్చులు మల్లు భట్టి విక్రమార్క ఈ పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. నేటి నుంచి రాష్ట్రంలో ప్రతి ఒక్కరు దొడ్డు బియ్యం తినే అవసరం లేకుండా సన్నబియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అధిక నిధులు ఖర్చుపెట్టి పనిచేస్తుందని తెలియజేశారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల జనార్ధన్ రావు, మందటి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య, మండే రామలింగయ్య సిపిఎం నాయకులు వత్సవాయి జానకిరాముడు, కొల్లి నారాయణ, లింగం కోటేశ్వరరావు, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, గ్రామ పెద్దలు మండే చంద్రయ్య, రెడ్డిమల్ల వెంకటరెడ్డి, రేషన్ డీలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## గౌతమి స్కూల్‌లో కాళికాంబా సప్తశతి పద్య గళార్చన



**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 4 నవభూమి:**-స్థానిక శ్రీ గౌతమి స్కూల్ లో పద్య గళార్చన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విరచిత కాళికాంబా సప్తశతిలోని 701 పద్యాలను 100 నిమిషాలలో గౌతమి స్కూల్ విద్యార్థులు ఆలపించి అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ కొఠారు చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు పాల్గొని ప్రసంగించారు. మనిషి జీవనవిధానం, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల చూపించవలసిన గౌరవాన్ని గురించి, సమాజం పట్ల అనుసరించవలసిన బాధ్యతలను గురించి వీరబ్రహ్మేంద్రస్వామి అలవోకగా ఆటవెలది పద్యాలతో పండితులకు, పామరులకు తేలికగా అర్థమయ్యేరీతిలో కాళికాంబాసప్తశతిలో వివరించారని వాటిని అనుసరిస్తే మనిషి ఉన్నతునిగా కీర్తిని పొందవచ్చునని విద్యార్థి దశ నుండి ఈ విధమైన పద్ధతులను అనుసరింపచేయడం, పద్యాలను నేర్పించడానికి పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, భాషోపాధ్యాయురాలు విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను గాలికి వదిలేసిన హెచ్‌ఎం పాఠశాల సిబ్బంది

**మెనూ ఉండదు, టీచర్లు ఉండరు**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, సాయి**



**అశ్వారావుపేట రూరల్ ఏప్రిల్ 4 నవభూమి:**-స్థానిక అశ్వారావుపేట మండలం సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల ప్రాంతంలో ఉన్నటువంటి పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్ చరణ్, బొడెబోయిన సాయి శుక్రవారం సందర్శించి ఆశ్రమ పాఠశాలలో మూలుగుతున్న సమస్యలను వెలికి తీశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్ చరణ్, సాయి మాట్లాడుతూ స్థానిక హెచ్ఎం, టీచర్లు, వర్కర్లు, వాచ్మెన్ ఎవరూ లేకుండా విద్యార్థులను పట్టించుకోకుండా భోజనం మెనూ ప్రకారం లేకుండా నామమాత్రం పెట్టి ఆదుకోమని ఆశ్రమ పాఠశాలను మధ్యాహ్నం ఒకటి దాటితే గాలికి వదిలేస్తున్నారు అన్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం కూడా మెనూ ప్రకారం అందించడం లేదన్నారు. విద్యార్థులకు వాష్ రూమ్స్ కూడా వాడటానికి అనుగుణంగా లేవన్నారు. టాయిలెట్ వాష్ రూమ్ లకు వెళ్లాలంటే డబ్బా పట్టుకొని పిల్లలు వెనక నుండి ఆశ్రమ పాఠశాల గోడ దూకి వెళ్తున్నారన్నారు. అడగడానికి సదరు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, ఉపాధ్యాయ సిబ్బంది, వర్కర్లు, కనీసం వాచ్మెన్ కూడా మధ్యాహ్నం 1 దాటితే అందుబాటులో ఉండడం లేదన్నారు. ఏ ఉపాధ్యాయులు కూడా కోటర్స్ లో ఉండడం లేదన్నారు. విద్యార్థులను మధ్యాహ్నం సమయంలో మండుటెండలో గ్రౌండ్ లోను, ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పిల్లలు ఇష్టానుసారంగా బయట తిరుగుతూ గొడవలు పడుతున్నారన్నారు . కనీసం వాచ్మెన్ కూడా కాపలాకి ఉండకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. కావున ప్రధానోపాధ్యాయులు, సదరు నిర్వహణ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వక్స్ బిల్లు ఆమోదం ఏకపక్షం ముస్లిం సంఘాల నిరసన ర్యాలీ

**■ ర్యాలీలో పాల్గొన్న ప్రతిపక్ష పార్టీలు**




**సత్తుపల్లి, నవభూమి ఏప్రిల్ 4 :** వక్స్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి విపక్షాల సూచనలను పెడచెవిని పెట్టి ఏకపక్షంగా ఆమోదం పొందేలా నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి తీసుకున్న ఏకపక్ష నిర్ణయానికి నిరసనగా పట్టణంలోని ముస్లింలు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం పార్టీలు ర్యాలీకి మద్దతు తెలిపాయి. డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ముస్లింల పట్ల విభజన ధోరణితో ఉన్నారు. ముస్లింల వలన హిందువులకు ఏదో అన్యాయం జరుగుతుందని హిందూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ హిందూ ముస్లింల పట్ల విభజన గీత ఇస్తున్నారు అన్నారు. వాస్తవాలను భారతీయులు గ్రహిస్తారని వ్హారు అన్నార. ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలను వారి నిరసించారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన తెలుగుదేశం, జనసేన, నితీష్ కుమార్ జేడీయు పార్టీలకు తగిన సమయంలో ముస్లింలు గుణపాఠం చెప్తారన్నారు. జామా మసీద్ అధ్యక్ష కార్యదర్శులు నాయబ్ రసూల్, ఎండి కమల్ పాషా, ఎస్ కే రఫీ, ఎస్ కే మౌలాలి, ఎండి రిజాజిద్దీన్, షాకీర్, అమీర్ జానీ, ఆదిల్ షరీఫ్, ఎస్ కే ఇమామ్, కాంగ్రెస్ నాయకులు గాద్దే చెన్నారావు, పింగళి సామేలు, సిపిఎం నాయకులు రావుల రాజబాబు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం పన్నాగం




**గార్ల, నవభూమి, ఏప్రిల్ 4:** ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పన్నాగం పన్నుతున్నదని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. గార్ల న్యూ డెమొక్రసి పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంఘం నాయకుడు సూత్రపు మనోహర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల వివక్షత ప్రదర్శిస్తుందని, ప్రతి సంవత్సరం ఉపాధి హామీకి బడ్జెట్ లో కోత విధిస్తుందని దీన్నిబట్టి పేద ప్రజల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏ పాటి శ్రద్ధ ఉందో అర్థమవుతుందన్నారు. వలసలు నివారించి కూలీలకు పని కల్పించడం కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని, ఆ నిధులను ఉత్పత్తి ఇవ్వని రంగాలకు దారిమల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 307 రూపాయలు మాత్రమే పెంచిందని, ఏలాంటి కొలతలు లేకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ప్రతి ఒక్క మనిషికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, నీడ, మంచినీళ్లు, వైద్య సదుపాయం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, రవాణా చార్జీలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తుల ఉత్పత్తులకు వేలాది రూపాయలు పెంచే పాలకులు కూలీలకు పెంచడంలో అశ్రద్ధ వహిస్తుందని కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్ శక్తులకు అడుగులకు మడుగులు ఒత్తుతుందని దేవేందర్ విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని ఏ ఒక్క గ్యారంటీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, దీంతో రోజు రోజుకు ప్రజల్లో వ్యతిరేకత గూడుకట్టుకుంటుందన్నారు. సన్నబియ్యానిచ్చి పేదల కడుపు నింపుతున్నామని, వారి ఆకలి తీరుస్తున్నామని చెప్పేటువంటి ప్రభుత్వం మనిషికి ఆరు కేజీలు ఇస్తే నెల రోజులు ఎలా సరిపోతున్నాయని, మనిషికి 15 కేజీలు సన్నబియ్యం ఇవ్వాలని, మహిళలకు 2500 పెన్షన్, వృద్ధులకు 4000 పెన్షన్, రాజీవ్ యువ వికాస్ పథకం అర్హులందరికి అందేలా చర్యలు చేపట్టాలని, ధాన్యానికి బోనస్ ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సక్రు, గౌని మల్లేష్, మాన్య, బజారయ్య, మారుతి, శ్రీరాములు, బావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమ కార్యాచరణపై ప్రియా రంజన్‌తో తుమ్మల యుగంధర్ చర్చలు

**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ,రైతుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ ప్రియా రంజన్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి పంటల నూతన విధానాలు, రైతుల సంక్షేమం కోసం తీసుకోవలసిన కార్యాచరణ పై చర్చలు జరిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు. కాగా ఇటీవల యుగంధర్ విదేశాలకు వెళ్లి నూతన వ్యవసాయ విధానంపై అధ్యయనం చేశారు. తండ్రిలానే ఆయన కూడా వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. యువరైతుగా రాణిస్తున్నారు.



## విద్యార్థులు తల్లిదండ్రులు సమాజం మెచ్చేలా ఉండాలి




**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 4:** విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులకు నచ్చేలా, సమాజం మెచ్చేలా జీవించాలని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. విశ్వశాంతి లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించిన గత పదేళ్ల కాలంలో తమ అనుభవాలను పంచుకున్నారు. తమకు సహకరించిన యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. చదువుతోపాటు మంచి సంస్కృతి , సాంప్రదాయం అలవర్చుకోవాలని పసుపులేటి నాగేశ్వరరావు సూచించారు. పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు అనిల్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని హర్షియా అనే విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నరుకుల్ల సత్యనారాయణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: కొండపల్లి



**చింతకాని, నవభూమి ఏప్రిల్ 4:** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చింతకాని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్క్ఫెడ్ డి ఎం సునీత, తాసిల్దార్ కూరపాటి అనంతరాజులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ ప్రణాళికా శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని లక్ష్యంతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని కొనియాడారు. రైతులందరూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో క్వింటాకు2225 రూపాయల మద్దతు ధర లభిస్తుందని రైతులు తేమశాతం 14 నుంచి ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి మానస ఆత్మ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, తూము కోటేశ్వరరావు, సహకార సంఘం ఉపాధ్యక్షులు మాదినేని రవి డైరెక్టర్లు కిలారు మనోహర్ బాబు, నన్నక కోటయ్య, నాయకులు కన్నెబోయిన గోపి, సీఈఓ ఎం శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 4 నవభూమి:** 5 ఏప్రిల్ 2025 శనివారం ఉదయం 8 నుండి 12 వరకు 33 కేవి ఫిడర్ మెయింటెనెన్స్, ట్రీ కటింగ్ కలదు కావున అన్నపురెడ్డిపల్లి, నరసాపురం, మర్రిగూడెం, పెంట్లం, భాస్కరపురం, బుచ్చన్నగూడెం, కంపగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున వినియోగదారులు మరియు రైతులు సహకరించగలరని విద్యుత్ శాఖ కోరింది

# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 04 :** మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# సబ్‌స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నేలకొండపల్లి మండలం అనంతనగర్ గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 04 :** సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా బలోపేతం అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి నేలకొండపల్లి మండలం అనంతనగర్ లో 2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్ర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, గృహ అవసరాలకు పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్ తో పాటు, ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రారంభించుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పేదల కన్నీళ్ళు తుడిచేందుకు పని చేస్తున్నామని అన్నారు. యాసంగిలో పండించిన సన్న వడ్లకు కూడా వానాకాలం లాగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు.శ్రీరామ నవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, మొదటి దశలో బహు పేదలు నిర్మాణం చేసుకొని ఆ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేషన్ కార్డుదారులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, త్వరలో తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## మాజీ విలేకరి కుటుంబానికి ఆర్థిక సహాయం



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 4:** గార్ల మాజీ సీనియర్ విలేకరి షేక్ యాకుబ్ మియా ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబానికి పలు స్వచ్ఛంద సంస్థలు, పలు రాజకీయ పక్షాల నాయకులు శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. మండల పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాతల నుంచి విరాళాలు గా సేకరించిన 57 వేల 500 రూపాయలను మృతుడి భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు అలవాల సత్యవతి, జంపాల వెంకన్న, గార్ల మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్ లాల్, గార్ల జమా మసీదు అధ్యక్షుడు ఎం డి షఫీ, ఫ్రెండ్ గ్రూప్, శ్రీ రామ దండు 108 కమిటీ సభ్యులు మహ్మద్ రహీం, కట్టా రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు షేక్ యాకుబ్ పాష, మహ్మద్ షబ్బీర్, వజ్రం నాగేశ్వరరావు, గిన్నారపు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే కలెక్టరుకు వినతి



**కల్లూరు, నవభూమి, ఏప్రిల్ 4:** సత్తుపల్లి నియోజకవర్గం లని మండలాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజం మిల్ ఖాన్ ను కలిసి  వివరించారు. వేసవి దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గంలో నీటి సమస్య వున్న ప్రాంతాలను  గుర్తించి, ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన బోర్లు, రిపేర్ లు వున్న మోటర్లు గుర్తించి నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి, కల్లూరు లో షాదీఖానా నిర్మాణ  పనులు, ఖబరిస్తాన్ చుట్టూ గోడ నిర్మాణాలు, పలు మసీద్ లో సమస్యలు గురించి  సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సమస్యలు గురించి ఖమ్మం కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే అన్నారు.

## ఒరిగిన స్తంభాలతో భయం భయం



**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవి పల్లి మండలం బోరింగ్ తండా వద్ద కరెంటు తీగలు చాలా ప్రమాదకర స్థితిలో కిందికి వేలాడుతున్నాయి. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన సరేలే, చేద్దాంలే.. అంటూ నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఇదే తరహాలో గత ఏడాది బిల్లుడు తండా గ్రామమందు విద్యుత్ తీగ తెగిపడి శ్రీను అనే యువకుడు మృతి చెందాడని విద్యుత్ అధికారులు చోద్యం చూస్తూ మనుషుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాపోతున్నారు. ఇకనైనా మేల్కొని విద్యుత్తు తీగలు కానీ ఒరిగిన స్తంభంలో కానీ వెంటనే సరిచేసి తెగిన తీగలు స్థానంలో క్రొత్త తీగలను అమర్చి ఒరిగిన స్తంభాలను తీసి కొత్త స్తంభాలు వేసి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడాలని కోరుతున్నారు

# సన్న బియ్యం పథకంలో ఎలాంటి అవకతవలకు చోటు ఉండొద్దు

### ■ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:**–శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు భద్రాచలం ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు ఆయా జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి పత్రికలు, ఛానళ్లులో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం 40 రూపాయలకు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్ కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ




ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్ధంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్ధిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చౌక ధరల దుకాణాల కు సన్న బియ్యం తరలించామని తెలిపారు. ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, చౌక ధరల దుకాణ యజమానులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాల్టీల్లో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాధ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలి

### ■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:**–జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్, (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకమునకు బీసీ, ఎంబీసీ (సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ, పూసల సగర, ఉప్పర, వాల్మీకి, బోయ, కుమ్మరి, శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ మరియు లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు  వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ పథకమునకు దరఖాస్తులు చేసుకొని అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి




రూ. 1,50,000/లు, మరియు పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000 లు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం మరియు ఆదాయ దృవీకరణ పత్రములు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి ఈ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు.  ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 04, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మొత్తం రూ.1,03,250 మంజూరయ్యాయి.అట్టి చెక్కులను శుక్రవారం మూసాపేట్ కు చెందిన నరసింహ చారి కి రూ.60,000 చెక్కు, బాలానగర్ కు చెందిన బీరగోని సరోజ కి రూ.39,000 చెక్కు, అల్లాపూర్ కు చెందిన రైనీ భూలక్ష్మి కి రూ.42,500 చెక్కు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరయ్యాయి. ఈ చెక్కులను బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు మరెంతో మందికి ఆదరణగా నిలుస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ సమస్యలు పరిష్కారానికి అందించిన మద్దతును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్, మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో పాము కలకలం





**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓ పాము ఎలుకను వేటాడుతూ కనిపించి కలకలం సృష్టించింది. అది చూసిన మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది వెంటనే కొత్తగూడెం మున్సిపాలిటీ కి చెందిన స్నేక్ రెస్క్యూ చేసే సంతోష్ కి చెప్పడంతో వెంటనే అక్కడికి చేరుకొని చాకచక్యంగా పట్టుకుని, పాము గురించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం పామును అడవిలో వదలనున్నట్లు సంతోష్ తెలిపారు.

# మాజీ ప్రధాని వాజపేయి శతజయంతి ఉత్సవాల్లో

## మహిళా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి







**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** మాజీ ప్రధాని బిజెపి అగ్రనేత స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాలు సభ శుక్రవారం కొత్తగూడెం ఆఫీసర్ క్లబ్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ యంపీ సీతారామ్ నాయక్,కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలీ మధుసూదన రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి హాజరయ్యారు.

# స్టార్టప్ మహాకుంభ్‌లో పాల్గొన్న డాక్టర్ తుమ్మల యుగంధర్



**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** న్యూఢిల్లీలో జరిగిన శుక్రవారం స్టార్టప్ మహాకుంభ్ 2025 కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యువ పారిశ్రామికవేత్త డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు

# కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ల నిరసన

- మంత్రి సీతక్క తొలి సంతకం అమలుకు మోక్షం లేదా?
- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్



**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** పది నెలలుగా మినీ అంగన్వాడీ టీచర్లు పూర్తి వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఎగనామంపై అంగన్వాడి టీచర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. మినీ అంగన్వాడీ కేంద్రాలు లో పని చేస్తున్న టీచర్స్ రెండు రకాల పనులు వర్కర్ పని, టీచర్స్ పనులు చేస్తున్న సందర్బంగా అనేక పోరాటాలు నేపథ్యంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో 24 రోజుల సమ్మె భాగంగా కెసిఆర్, మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి నాలుగు వేల మినీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలుగా ప్రమోట్ చేస్తూ కేంద్రం ప్రభుత్వంకి లేఖ ఇచ్చి అనుమతి పొందిన సమయంలో ఎన్నికలు కోడ్ రావటం ప్రభుత్వం మార్పు జరిగి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో



ఐసీడియస్ శాఖ మంత్రి సీతక్క ప్రమాణం అనంతరం తొలి సంతకం మినీ అంగన్వాడీ కేంద్రాలని మెయిన్ సెంటర్ లగ ప్రమోట్ చెసి జీవో ఇచ్చి అట్టి పదోన్నతి పొందిన వారికీ మంత్రులు, ఎమ్మెల్యే ల చేతులు మీదుగా ప్రమోషన్ కాపీ లు అందించారు. పెరిగిన వేతనం 4 నెలలు పాటు 7650 నుండి 13650 రూపాయలు పెంచి ఇచ్చి, ఆ తరువాత నుండి గత 10 నెలలు గా పెంచిన జీతం 13650 ఇవ్వకుండా మల్ల హాఫ్ జీతం 7650 రూపాయలు ఇస్తున్నారు అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం తప్పుడు చర్యల ను తప్పు బట్టారు. తక్షణమే పెండింగ్ జీతాలు ఏరియర్స్ తో పాటు ప్రతి నెల నెల పెరిగిన గౌరవ వేతనం అమలు పర్చాలి అని ప్రభుత్వంకి విజ్ఞప్తి చేశారు. బి ఎల్ ఓ డ్యూటీ రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలని జిఓ ను అమలు పర్చాలని, పెండింగ్ బిల్స్ తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ సందర్బంగా కలెక్టర్ కు జిల్లా ఐసీడియస్ పిడి లకు సమస్యలు పై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోనే మణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, విజయ, సరస్వతి, భారతి, నీరజ, వినోద, లలిత, సరోజని, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే జారె



**దమ్మపేట ఏప్రిల్ 4 నవభూమి:** దమ్మపేట మండలం మందలపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్,కొమరం భీమ్ విగ్రహాలను శుక్రవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవిష్కరించారు.


ఈ సందర్బంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ పరీక్షలు ముగిసిన తరువాత ఇంటికి వెళ్లి చదువుపై అలసత్వం వహించకుండా ఇంటివద్ద చదువుతూనే వృత్తి విద్యాకోర్స్ లకు సంబందించిన సమ్మర్ క్యాంపులు వినియోగించుకోవాలన్నారు. అలాగే సరదా కోసం చెరువులు కుంటలవైపు వెళ్లి ఈత రాక ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దన్నారు. తల్లిదండ్రులు కూడా వేసవి సెలవులలో పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అనంతరం ఇదే పాఠశాలలో గత నెల ఆకస్మిక సందర్శనలో భాగంగా విద్యార్థులకు తాగునీటి



సమస్యను తెలుసుకున్న సందర్భంలో వెంటనే బోర్ మోటార్ మంజూరు మంచినీటి సమస్య లేకుండా చేస్తానని చెప్పారు చెప్పిన మాటకు కట్టుబడి నూతన మోటార్ ను స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ పి విశ్వనాధ్ కుమార్,పిఈటీ గోపాల్ ఉషారాణి, శ్రీనివాసరావు, మండల నాయకులు పర్వతనేని ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, సాయిల నర్సి, పగడాల రాంబాబు, సుఘసాని శ్రీ థార్ గ్రామశాఖ అధ్యక్షులు సిర్నెని వెంకయ్య, షాకీర్ పాషా, చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ గుమ్మడిదల ఏఈ రవి కిషోర్






**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు గుమ్మడిదల అసిస్టెంట్ ఇంజనియర్ రవి కిషోర్ ను పట్టుకున్నారు. పటాన్ చెరులోని నీటిపారుదల సబ్ డివిజన్ కార్యాలయంలో ఏసిబి అధికారులు వలపన్ని



పట్టుకున్నారు.గుమ్మడిదల నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనియర్ రవి కిషోర్ లక్ష రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ సిటీ రేంజ్-2 డిఎస్పి శ్రీధర్ నెత్రుత్వంలోని అధికారుల బృందం పట్టుకున్నారు. గుమ్మడిదల మండలంలో నాల అనుమతి పత్రం గురించి సంతోష్ అనే వ్యక్తి దగ్గర 10 లక్షల రూపాయలు గుమ్మడిదల నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనియర్ డిమాండ్ చేశారు.దానికి 7 లక్షల రూపాయలకు రవి కిషోర్ ఒప్పందం కుదుర్చుకున్నాడు . దాంతో గత నెల 28వ తేదీ నుంచి రోజు ఫోన్ చేస్తుండడంతో హైదరాబాద్ ఏసీబీ కార్యాలయంలో బాధితుడు ఆశ్రయించాడు. ఒప్పందంలో బాగంగా శుక్రవారం ఉదయం పటాన్ చెరు నీటిపారుదల కార్యాలయంలో మొదటగా లక్ష రూపాయలు ఏఈ రవి కిషోర్ కార్ డాష్ బోర్డులో డబ్బులు పెడుతుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. మొత్తం డబ్బులు ఏఈ తో పాటు ఇంకా పై అధికారులు ఏమైనా ప్రమేయం ఉందా ఒక్కడే డిమాండ్ చేశాడా అనే కోణంలో విచారణలో తేలాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు

## వరకా వారి వివాహానికి హాజరైన మాల పూల రవీందర్



**బూర్గంపాడు ఏప్రిల్ 4 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ వరక కొండయ్య – నాగమణి దంపతుల కనిష్ఠ కుమారుడు సుధీర్ కుమార్ – పుష్పలత ల కల్యాణ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, నవ దంపతులకు ఆత్మీయ శుభాకాంక్షలు అందజేసిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఈ వివాహ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నవతన్, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ పిల్లి రవి వర్మ, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి లాలయ్య, బర్లా బాబు, సెనగ అప్పారావు, పేరుమల అజయ్, మహేష్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు

## కరకట్ట పనులు ఎందుకు ఆగాయో మంత్రి సమాధానం చెప్పాలి

### సిపిఎం నాయకులు గడ్డం స్వామి



**భద్రాచలం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నానని చెబుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుభాష్ నగర్ కాలనీ వైపు కరకట్ట పనులు ఎందుకు ఆగాయో సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ నాయకులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం భద్రాచలం పర్యటనలో భాగంగా పనులను పరిశీలించి అధికారులను కరకట్ట నిర్మాణం పనులు ఆలస్యంపై ఆరా తీసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులు ఎందుకు మంజూరు చేయట్లేదో సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రశ్నించారు. కరకట్ట నిర్మాణం పనులు ఆగటానికి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ఒక కారణమైతే కాంట్రాక్టర్ కు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశారని ఆ విషయం తెలియదా అని ఆయన అన్నారు. ఇప్పటికైనా కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులను సత్వరమే మంజూరు చేసి కరకట్ట పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మే నెల చివరి నాటికి కరకట్ట పనులు పూర్తి కాకపోతే జూన్లో వచ్చే వర్షాలు, వరదలకు భద్రాచలం పట్టణం ముంపుకు గురవుతుందని ఉందని, తక్షణమే కరకట్ట నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**ములకలపల్లి ఏప్రిల్ 4 నవభూమి:** ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో జరుగుతున్న శ్రీ హనుమత్, సీతా, లక్ష్మణ సపరివార దేవతా సహిత శ్రీ కోదండ రామ స్వామి వార్ల యంత్ర విగ్రహ, ధ్వజ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఇనగంటి రాము, నందమూరి సురేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆరవ రోజు శ్రీదేవి వసంత నవరాత్రులు

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం శ్రీ అమ్మవారి వసంత నవరాత్రోత్సవముల భాగంగా ఆరవ రోజు పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం 5:00 గంటలకు సుప్రభాత సేవ ప్రాత: కాలార్చన, శ్రీ చక్రార్చన, సూర్య నమస్కారములు, మూలమంత్ర, అనుస్థానం, చండీ సప్తసతీ పారాయణం,హెూమములు,జవనములతో పాటు ప్రత్యేకంగా అమ్మవారికి పంచ అమృత అభిషేకం నిర్వహించారు.ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన అనంతరం 2:30 లకు మల్లెపూలతో లక్ష కుసుమార్చన, లలితా సహస్ర నామములు,నిర్వహించారు. రాత్రి 7:30 గంటలకు నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు దేవస్థాన అర్చకులు, రుత్వికులు, సిబ్బంది పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.









## బిల్లు ఉపసంహరించుకునే దాకా పోరాటం ఆగదు

- చంద్రబాబు, నితీష్ చరిత్రహీనులుగా మిగిలి పోతారు
- ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం



**ములకలపల్లి ఏప్రిల్ 4 నవభూమి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లోక్ సభ, రాజ్యసభల్లో మందబలంతో వక్ఫ్ సవరణ బిల్లు 2024 నల్ల చట్టాన్ని ఆమోదింప జేసుకోవడం దుర్మార్గమైన, సిగ్గుమాలిన చర్య అని సీనియర్ జర్నలిస్టు, జమాతె ఇస్లామీ హింద్ జాతీయ సభ్యులు యండి ఉస్మాన్ ఖాన్ ధ్వజమెత్తారు. శుక్రవారం మండల పరిధిలోని జగన్నాథపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి లు రాజ్యాంగ విరుద్ధమైన మోడీ,షా ల ప్రతిపాదిత నల్ల చట్టానికి మద్దతు తెలిపి చరిత్ర హీనులుగా మిగిలి పొయ్యారని విమర్శించారు.దేశంలోని అతి పెద్ద రెండవ మెజారిటీ వర్గమైన ముస్లింల మనోభావాలను, ప్రతి పక్షాలు, పౌర సంఘాల అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోకుండా పరివార్ ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవహరించిందని,దానికి చంద్రబాబు నితీష్ కుమార్ లు బేషరతుగా ప్రత్యక్ష మద్దతునిచ్చారని, త్వరలోనే వీరు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ నల్ల చట్టాన్ని ఉపసంహరించుకొనే దాకా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి ముస్లింలందరూ వెన్నంటి నిలుస్తారని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో షేక్ అబ్దుల్, జబ్బార్, బాజీబాబా, యాఖూబ్, షబ్బీర్, జాఫర్, సమీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ములకలపల్లి ఏప్రిల్ 4 నవభూమి:** ములకలపల్లి మండలంలో జగన్నాథపురం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో రాచన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం వేడుక కార్యక్రమం జరిగాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు డాన్సులు, పాటలు, సాంస్కృతిక కల్చరల్ ప్రోగ్రాం లు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగన్నాథపురం పరిధి స్కూల్ కాంప్లెక్స్ ఇంచార్జి భాస్కర్ పాల్గొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధి సెక్రెటరీ కొమ్ముగూడెం పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం కుమార్ ఈ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుంజ కృష్ణకుమారి మాట్లాడుతూ.పాఠశాలలో పిల్లలకు కార్పొరేట్ స్థాయి మెరుగైన విద్యను అందించడం మా లక్ష్యమని, చదువు బోధించే విషయములో ఎక్కడ కూడానిర్లక్ష్యం వహించకుండా ప్రతిరోజు క్రమం తప్పకుండా విధులకు హాజరు అవుతున్నమని, గ్రామ ప్రజలు కూడా వారి వంతుగా పాఠశాల అభివృద్ధికి సలహాలు సహకారాలు తోడ్పాటు అందించాలని ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని పిల్లలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పించబడ్డాయని, పిల్లలకి పుస్తకాలు,నోటు పుస్తకాలు యూనిఫామ్ విషయంలో కూడా ఎలాంటి ఇబ్బంది లేదని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వ డైట్ మెనూ ప్రకారం పిల్లలకు



రుచికరమైన కూరలతో కలిగిన భోజనం పెడుతున్నామని తెలియజేశారు. ఈ వార్షికోత్సవ వేడుక కార్యక్రమంలో రాచన్నపేట పాఠశాల ఉపాధ్యాయురాలు కారం కృష్ణ వేణి, న్యూస్ లైన్ తెలంగాణ రిపోర్టర్ కుంజ సూర్యనారాయణ, స్కూల్ చైర్మన్ కుంజ వెంకట్, బయట వీరస్వామి, పెనుబల్లి చంద్రమ్మ, స్కూల్ వివో చైర్మన్ సున్నం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రామం భజే ఆడియో పాట సిడిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**భద్రాచలం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే భక్త జనానికి వినుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్న తనివి తీరని రామాయణ గాధ భద్రాచల సీతారామ చంద్ర స్వామిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ ఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి సీతారామచంద్ర స్వామి కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం శ్రీమతి అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు శ్రీమతి లక్ష్మి శివరాంజీ, విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికా విద్యకు ఎంఈఓ ప్రత్యేక ప్రోత్సాహం





**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి జిల్లా బ్యూరో:** కొత్తగూడెం మండలంలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న బాలికలను ప్రోత్సహించేలా ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ ప్రత్యేక పథకాన్ని నిర్వహిస్తున్నారు. పాఠశాలకు క్రమంగా హాజరవుతూ తొలిమెట్టు (ఎఫ్ ఎల్ ఎన్) సామర్థ్యాలను సాధించిన బాలికలను గుర్తించి వారిని ప్రోత్సహించేలా నూతన వస్త్రాలను బహుకరిస్తున్నారు. బాలిక చదువు ముఖ్యమని, ఒక బాలిక చదువుకున్నట్లైతే తదుపరి తన కుటుంబాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. బాలిక విద్యకు విధిగా ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు.

# మంత్రి తుమ్మల కళ్యాణ సమీక్ష





**భద్రాచలం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు, రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్లు టాప్స్ ఏర్పాటు చేశామని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచామని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామని అన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్ లో మూడు చోట్ల హెలిపాడ్లతోపాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలని అన్నారు. కళ్యాణము పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక ఏటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలంకు వచ్చే భక్తులు హోటల్లో కానీ రోడ్ల పైన గాని దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండా చూడవలసిన బాధ్యత ఫుడ్ ఇన్ స్పెక్టర్ పై ఉన్నందున ప్రతిరోజు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం తెలిసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదాం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్ బాలికల హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలి పదవీ విరమణ సభ

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4 :** ప్రభుత్వ బాలికల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి పదవి విరమణ అభినందన సభ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విద్యాధికారి శ్రీమతి విజయ కుమారి హాజరయ్యారు సంధ్యారాణి గత 11 సంవత్సరముల నుండి గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలుగా హెడ్మాస్టర్ గా కొనసాగుతున్నారు ఆమె వచ్చినప్పుడు శిథిలావస్థలో ఉన్న బిల్డింగును ప్రో కర్మ ఇతర దాతల నుండి సహాయం తీసుకుంటూ అమూల్యమైన సేవలను అందించారనిఎంఈఓ తెలిపారు అందరితో స్నేహపూర్వకంగా ఉండి అటు ఉపాధ్యాయులతోని ఇటు విద్యార్థులతో కూడా కలుపుకొని పోయి బాలికల ఉన్నత పాఠశాలను అగ్రగామిగా ఉంచారు ఈ కార్యక్రమంలో బాలికల అసిస్టెంట్ హెచ్ఎం సునీత మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోపాల్ రెడ్డి వసంత రమేష్ ఎంఈఓ మురళీకృష్ణ



కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

# శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే ఆదినారాయణ





**దమ్మపేట ఏప్రిల్ 4 నవభూమి:** దమ్మపేట మండలం గొర్రెగుట్ట గ్రామంలో కోదండ రామాలయంలో నూతనంగా కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఆలయకమిటీ గ్రామస్తుల ఆహ్వానం మేరకు శుక్రవారం ముఖ్యఅతిధిలుగా రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆయన సతీమణితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# భక్తి గీతాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కొత్తగూడెం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** హైదరాబాదు ద్వివేదుల మూర్తి సారథ్యంలో రామం భజే అనే గీతాన్ని రచించగా శ్రీదేవి ఫ్రేమ్ వారు సంగీతాన్ని సమకూర్చగా అరుణరామ్ ఆలపించిన ఆడియోను శుక్రవారం కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో విచ్చేసిన శ్రీ రామ భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఆధ్యాంతం భక్తి రస ప్రధానంగా సాగిన ఈ ఆడియోని విని పలువురు తమ హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమం ఆ శ్రీరామచంద్రుని దయతో దిగ్విజయంగా పూర్తయినందుకు ఏ ఆర్ మ్యూజికల్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణానికి చెందిన రామ భక్తులు మొల్లేటి శివరాంజి, లక్ష్మీపతిరామ్ తెనాలి, విశ్వనాధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం

■ ముఖ్య ఆహ్వానితులుగా కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత









**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రిల్ 4,** శ్రీ విశ్వవసునామ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కలియుగ ప్రత్యక్ష దైవం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికళ్యాణ మహోత్సవం వకుళ మాత కల్యాణమండపంనందు శుక్రవారం అంగరంగ వైభవంగా మామిడి తోరణాల వేదమంత్రోచ్చారణల నడుమ స్వామి వారుఅమ్మవార్ల పాణిగ్రహణంను ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణం అంతా పూల మాలలు,మామిడి తోరణములతో అలంకరించారు.వేలాదిమంది భక్తుల గోవింద నామస్మరణల మంగళ వాయిద్య ములతో ఆధ్యాత్మికశోభతో నైనానందకర ముగాకళ్యాణ మహోత్సవంజరిపించారు.శ్రీ పురాణం రవికుమార్ శర్మ బ్రహ్మోత్సవం లో దేవాలయఅర్చకస్వాములుశాస్త్రయుక్త ముగాకళ్యాణకతువునుఅధ్యంతంభక్తుల ఆనందోత్సవాల నడుమ నిర్వహించారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు,విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, వరపూజ, పాదప్రక్షాళన, మధుపర్కములు, యోక్త్రపూజ,మాంగల్య పూజ నిర్వహించారు.వరుడు వెంకటేశ్వ రుడు వధువులు శ్రీ అలివేలు మంగ, పద్మావతి అమ్మవారు శిరస్సునముత్యాల తలంబ్రాలు పోసుకున్న ఘట్టం భక్తులకు ఎంతో మధురానుభూతిని కలిగించింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయమునుండిపంపిన ముత్యాల తలంబ్రాలను ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహనరావు దంపతులు స్వామి వారికి సమర్పించరు.గ్రామపంచాయతీ తరపున ఆనవాయితీగా అందించే పట్టు వస్త్రములు,ముత్యాల తలంబ్రాలను తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులు,ప్రత్యేక అధికారి పి సుజిత, కార్యదర్శి గరికపాటి కుమార్,మాజీ సర్పంచ్ మూల్పూరి స్వప్న,సొసైటీ అధ్యక్షులుమూల్పూరి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యూరు మల్లిక, వాసిరెడ్డి శివకుమారి,గ్రామస్తుల ఆధ్వర్యం లో అందజేశారు.కళ్యాణ మండపం దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులు స్వామివారికి,అమ్మ వార్లకు పట్టు వస్త్రములు సమర్పించారు. కోటేశ్వరరావు దంపతుల వితరణతో వారి ఆధ్వర్యంలో స్వామివారి"తెప్పోత్సవం" ఘనంగా నిర్వహించారు.భక్తులు వేలాది గా పాల్గొని కళ్యాణాన్ని తిలకించి పరమా నంద భరితులైనారు.జమలాపురం,ఎరు పాలెం,మధిర,తిరువూరు,విజయవాడ, నూజివీడు,మైలవరం ప్రాంతముల నుండి తరలివచ్చారు.వచ్చినభక్తులకుఉచితముగా మంచినీరు,వితరణతో పాటుకుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం వెంకట్రామిరెడ్డి వితరణతో అన్నదానం నిర్వహించినారు. సాయంత్రం 05-00 గంటల నుండి శ్రీవారు గ్రామ సేవగా శేష వాహనంపై బయలుదేరి భక్తజన సందోహ స్వాగతముల మధ్య గ్రామ చెరువునందుఘనంగా తెప్పోత్స వము అని పిలువబడు" ప్లవంగోత్సవం" కార్యక్రమం నిర్వహించారు.చుట్టుప్రక్కల ప్రాంతంలో నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి తెప్పోత్సవము ను తిలకించి ఆనంద పరవశులైనారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి, వకుళమాత కళ్యాణమండపం నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల దంపతులు, నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య,మధిర వ్యవసాయ మార్కెట్కమిటీ చైర్మన్ బండారునరసింహా రావు దంపతులు,గరుడాలయ నిర్మాణ దాత మూల్పూరిశ్రీనివాసరావు దంపతు లు,అర్చకులు,దేవస్థాన సిబ్బంది,జమలా పురం గ్రామ పెద్దలు,నాయకులు,సత్య సాయిసేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాచలం ముంపునకు గురి కావద్దు

■ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

■ గోదావరి కరకట్ట, స్లూయిజ్ పనులను పరిశీలన





**భద్రాచలం ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:** గోదావరి వరదల నుండి భద్రాచలం పట్టణంలోని ప్రజలు మరియు గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను మరియు రవాణా మార్గానికి ఇబ్బందులు లేకుండా కొత్తగా చేపడుతున్న కరకట్ట పనుల నిర్మాణములో అలసత్వం వహిస్తున్నందుకు సంబంధిత ఇరిగేషన్ శాఖ ఎస్సీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత ఎస్సీలకు ఆదేశించారు. శుక్రవారం నాడు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులోని కొత్తగా నిర్మాణం చేపడుతున్న స్లూయిస్ పనులను ఆయన పరిశీలించారు. సంవత్సర కాలం నుండి పనులు సరిగా జరగడం లేదని జరగకపోవడానికి కారణం తెలపాలని ఎస్సీలపై ఆయన మండిపడుతూ మే 31 నాటికి కంప్లీట్ కావాలని, ఈసారి గోదావరి వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు కానీ భద్రాచలం పట్టణం ప్రజలు కానీ ఎవరు ఇబ్బందులు పడకూడదని అందుకు సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అన్నారు. పాత కరకట్ట స్లుయిస్ పాయింట్ నుండి ఇప్పుడు నిర్మాణం జరిగే కరకట్టవరకు ఎత్తు పెంచాలని అలాగే పర్మనెంట్ గా మోటార్లు బిగించాలని ఆటోమేటిక్ సెటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కరకట్ట నిర్మాణం పనులకు ఏమైనా అడ్డంకులు ఉంటే శ్రీరామనవమి కాగానే జిల్లా కలెక్టర్ ను సంప్రదించి సమస్య పరిష్కరించుకొని వెంటనే పనులు ప్రారంభించాలని, నిర్లక్ష్యం వహించే ఎస్సీలు డీఈలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొరు.

# శ్రీ సీతారామ కళ్యాణ ముహూర్తం విశిష్ఠత

## రేపే లోక కళ్యాణం కోసం సీతారాముల కళ్యాణం





**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 04:** ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నాడు దేశ వ్యాప్తంగా అత్యంత వైభవోపేతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవమునకు చెందిన ముహూర్తము ఎంతో విశిష్ఠత కలిగి వుంది. జగత్ ప్రభువైన శ్రీ శ్రీరామచంద్రమూర్తి చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసూ నక్షత నాలుగవ పాదంలో కర్కాటక రాశిలో కర్కాటక లగ్నంలో జన్మించారు. దేవుని కళ్యాణంగానీ, అవతార పురుషుల కళ్యాణంగానీ వారి జన్మదినం నాడే నిర్వహిస్తారు. లోక కళ్యాణం కోసం నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణం జగత్ జగత్కళ్యాణంగా ప్రసిద్ధి చెందింది. చైత్ర మాస శుక్ల పక్షంలో నవమి తిథి నాడు అభిజిత్ లగ్నంలో నిర్వహించే శ్రీ స్వామి వారి కళ్యాణ ముహూర్తమునకు ఎంతో ప్రాధాన్యత వుంది. సూర్యుడు ఉదయించుచున్న లగ్నమునకు నాలుగవ లగ్నమును అభిజిత్ లగ్నం అంటారు. ఈ అభిజిత్ లగ్నం సర్వ దోషములను నశింపజేయును. సర్వ శుభకార్యములకు ప్రశస్తమైనదని, శుభప్రదమైనదని శాస్త్రం చెబుతోంది.

ఈ సంవత్సరంలో ఏప్రిల్ 6వ తేదీ ఆదివారం నాడు శ్రీ రామనవమి పర్వదినమున మీనం సూర్యోదయ లగ్నం అవడం వలన మీనం నుండి నాలుగవ లగ్నమైన మిధున లగ్నంలో కళ్యాణం నిర్వహిస్తారు. సూర్యోదయ లగ్నం మేషం అయితే కర్కాటక లగ్నం అభిజిత్ లగ్నం అవుతుంది. పండుగల్లో తిథి పేరు ఉండటం వలన తిథికి గల ప్రాధాన్యతను బట్టి ఆ పర్వదినమును ఆ తిథినాడు జరుపుకోవాలని స్పష్టం అవుతుంది. వినాయక చవితి, శ్రీ రామ నవమి, శ్రీ కృష్ణాష్టమి, నాగుల చవితి, నాగ పంచమి, సుబ్రహ్మణ్య షష్ఠి, ముక్కోటి ఏకాదశి పర్వదినముల పేర్లలో తిథి ఉండటం గమనించవలసిన విషయం ఏ రోజైన సూర్యోదయ సమయానికి గల తిథికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. సూర్యోదయ సమయానికి శుభ తిథి ఉంటే దాన్ని అమృతతుల్యంగా భావిస్తారు. సూర్యోదయ సమయానికి అశుభతిథి ఉంటే దోష ప్రదంగా భావిస్తారు.

శ్రీరామ నవమిలో తిథి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. చైత్ర మాసంలో శుక్ల పక్షంలో సూర్యోదయ సమయానికి నవమి ఉంటేనే ఆ రోజు శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. సూర్యోదయ సమయానికి అష్ఠమి ఉండి ఆ తర్వాత నవమి వచ్చినప్పటికీ దానిని దోషప్రదంగా భావించి ఆ రోజు కళ్యాణం నిర్వహించరు. తిథి ద్వయం వలన ఒక వేళ తరువాత రోజు సూర్యోదయానికి నవమి లేక పోయినప్పటికీ దశమి ఉన్నప్పటికీ ఆ రోజును శ్రీరామ నవమి పర్వదినముగా భావించి కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీ స్వామి వారు పునర్వసూ నక్షత్రంలో జన్మించినప్పటికీ ఆ నక్షత్రంలోనే కళ్యాణం జరపడం ఒక్కొక్కసారి సాధ్యం కాదు. ఈ సంవత్సరం ఆదివారం నాడు పునర్వసూ నక్షత్రం ఉదయం గం.10 ల వరకు వున్నది. అందువలన పుష్యమీ నక్షత్రంలో కళ్యాణం జరుగుతుంది. హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీ శ్రీరామ చంద్రమూర్తి జన్మించినప్పుడు ఆయన జాతక చక్రంలో ఐదు గ్రహాలు ఉచ్ఛస్థానంలో ఉన్నాయి. ఎవరి జాతకంలోనైన నవ గ్రహాలలో ఐదు గ్రహములో ఉచ్ఛ స్థానంలో వుంటే అవతారపురుషులుగా, లోకనాయకులుగా రాణిస్తారు.

ముహూర్తము అనగా 48 నిమిషాల కాలం. ఏదైన ఒక శుభకార్యాన్ని శుభ ముహూర్తములో నిర్వహించడం వలన రెండు ప్రయోజనాలు చేకూరతాయి ముహూర్త బలము వలన ఆ శుభకార్యము ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా పూర్తవుతుంది. ఆ ముహూర్త లగ్నానికి గల గ్రహ గతులను బట్టి తరువాత కాలంలో కూడా శుభ ఫలితములు కలుగుతాయి.

రామో విగ్రహాన్ ధర్మ, ధర్మం మూర్తీభవించిన శ్రీ శ్రీరామచంద్ర మూర్తి దివ్యమంగళ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నిశ్చలమైన మనసుతో ప్రార్థిద్దాం.

**యస్.వి. సూర్యనారాయణ**
**సీనియర్ జర్నలిస్ట్ - ఇల్లెందు**
**సెల్: 9848758175**

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా
- నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటినీ వేగవంతం చేయాలి
- సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సిఎస్

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 04:** రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.

రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటినీ వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.












# కనీస సదుపాయాల కల్పనకు కృషి

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4:** కొండాపూర్ డివిజన్ పరిధిలో గల ఓయూ ప్రొఫెసర్ కాలనీలో రూ.60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు కోరుకొనే విధంగా కాలనీలను అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉందని, పూర్తి స్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ చాంద్ పాషా, కొసరాజు లక్ష్మణ్, సుద్దపల్లి విజయ్ కృష్ణ, విజయ్ శర్మ, కరీంలాలా, పెరుక రమేష్ పటేల్, మధు ముదిరాజ్, దీపక్ కచ్చావా, బోయినపల్లి గోపీకృష్ణారావు, కొండల విద్యాసాగర్ రెడ్డి, అరుణ్, శ్రీకాంత్, అజిత్ రెడ్డి, సిహెచ్ సంతోష్, కె.సంతోష్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, రజనీకాంత్, బుడుగు తిరుపతి రెడ్డి, రవిశంకర్ నాయక్, ఎర్ర రాజు, బసవ రాజు, కాట్రగడ్డ బసవశంకర్, తదితరులు పాల్గొన్నారు